# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**ప్రచురణార్థం/ప్రసారార్థం:**

**తేది: 29 ఆగస్టు, 2018,**

**విజయవాడ.**

### మానవ హక్కుల నేతల అరెస్టుకు ఖండన

బీమా – కొరెగావ్ ఘర్షణలకు కుట్ర చేశారనే నెపంతో మానవ హక్కుల నేతలు వరవరరావు, వీనస్ గొంజాల్వెజ్, అరుణ్ ఫెరీరా, గౌతమ్ నౌలఖ్, సుధా భరద్వాజ్‌లను అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది.

బిజెపి ప్రభుత్వ విధానాలను విమర్శించిన వారిని, అభ్యుదయ రచయితలను, సామాజిక వేత్తలను మోడీ హయాంలో దేశద్రోహులుగా ముద్ర వేసి అక్రమంగా అరెస్టులు చేయడం, వేధింపులకు గురి చేయడం పరిపాటిగా మారిపోయింది. ఇది ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. తమ పరిపాలనపై ప్రజలలో వస్తున్న వ్యతిరేకతను ప్రక్కదారి పట్టించడానికే కేంద్ర ప్రభుత్వం ఇటువంటి ఎత్తుగడలకు పాల్పతున్నది. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలను దేశ ప్రజలంతా గర్హించాలి. ఇకనైనా బిజెపి ప్రభుత్వం తమ కుట్రపూరిత విధానాలను విడనాడాలని, అరెస్టు చేసిన హక్కుల నేతలను విడుదల చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు కేంద్రప్రభుత్వ నియంతృత్వ పోకడలను ఖండించాలని కోరుతున్నాము.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి